తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

మంగళవారం 06, ఆగస్టు 2024

ఎడిటర్: బక్క రవీందర్

www.dailyreporttelugu.com/



సమస్య ఏదైనా

దాని వెనుక ఎవరున్నా....
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707




# అమెరికాకు మీరే ఆయువుపట్టు..



- ఇక తెలంగాణకు రండి.. ◆ పెట్టి బడులు పెట్టండి: ప్రవాసులతో సీఎం రేవంత్‌రెడ్డి
- వీ హబ్ లో పెట్టుబడులు.. అమెరికా కంపెనీతో ఒప్పందం
- న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ను సందర్శించిన సీఎం రేవంత్..
- సీఈఓ తో రేవంత్ భేటీ - కంపెనీ విస్తరణకు ఓకే
- కాగ్నిజెంట్ కంపెనీకి సీఎం హామీ.. ◆ మరింత మందికి ఉద్యోగ అవకాశాలు..
- అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులతో కాగ్నిజెంట్ సీఈవో భేటీ
- దాదాపు 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా కొత్త సెంటర్
- కాగ్నిజెంట్‌కు అన్ని విధాలా సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి హామీ

**అమెరికా :** రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారిపొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు.. రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారిపొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది.

మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..' అని ఎన్నారైలలో ఉత్సాహం నింపారు."గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను" అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. భవిష్యత్తు ప్రణాళికలతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.తమ పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే తమ ప్రభుత్వం

మిగతా 2లో

## పరిస్థితులు మారాయి మీరూ మారండి

- టాప్-10లో ఒక్క ఏపీ యూనివర్సిటీ లేకపోవడం బాధాకరం: సీఎం చంద్రబాబు
- అమరావతిలో జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం
- నైపుణ్యాభివృద్ధి, విద్య తదితర అంశాలపై చర్చ
- గతంలో నాక్ అక్రెడిటేషన్ టాప్-10లో ఏపీ వర్సిటీలు ఉండేవన్న చంద్రబాబు
- ప్రస్తుతం రాష్ట్రంలో వర్సిటీల పరిస్థితి పట్ల విచారం
- వ్యవస్థలన్నీ కుప్పకూలాయి సరిచేద్దాం రండి - పవన్ కల్యాణ్




**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ప్రపంచస్థాయి ఉద్యోగాలకు అనుగుణంగా రాష్ట్ర విద్యార్థుల నైపుణ్యాలు పెంచే చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా ఏపీలోని యూనివర్సిటీల పరిస్థితి పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. గతంలో నాక్ అక్రెడిటేషన్ లో ఏపీ విశ్వవిద్యాలయాలు టాప్-10లో ఉండేవని, కానీ ఇప్పుడు ఏపీకి చెందిన ఒక్క వర్సిటీ కూడా టాప్-10లో లేకపోవడం బాధాకరమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యాంశాలు కూడా ఎప్పటికప్పుడు మారుతూ ఉండాలని చంద్రబాబు అభిలషించారు.
అంతర్జాతీయస్థాయిలో నైపుణ్యాలు సాధించేలా శిక్షణ అవసరమని అభిప్రాయపడ్డారు. వర్చువల్ వర్కింగ్ కోసం ఓ విధానం రూపొందించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వర్చువల్ వర్కింగ్ హబ్ గా అవతరించాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. త్వరలో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు తెలిపారు.
రానున్న ఐదేళ్లలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలు, అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారు సీఎం చంద్రబాబునాయుడు. సెప్టెంబర్ 20 నాటికి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అవుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఇచ్చామని, దానికి కమిటై ఉన్నామన్నారు. సింపుల్ గవర్నమెంట్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానమన్నారు. పరదాలు కట్టడం, చెట్లు నరకడాలు ఉండ కూడదన్నారు ముఖ్యమంత్రి. అమరావతిలో నేడు జరిగిన జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను అందర్నీ కంట్రోల్ చేస్తున్నానని అంటూ పరిపాలన అనేది సర్వీసు మూడ్‌లో ఉండాలని, అధికారాన్ని చెలాయించే పద్ధతిలో ఉండడం సరికాదని సున్నితంగా హెచ్చరించారు. ఇన్నాళ్ల మారిదిగా రాజకీయాలు లేవని, ఇప్పుడు మారాయని గుర్తు చేశారు. 1995 నాటి చంద్రబాబును చూస్తారని అంటున్నానని, మీరు ఇంకా ఆ స్పీడ్ రాలేదని చురకలు అంటించా రు ముఖ్యమంత్రి. త్వరలో ఆకస్మిక తనిఖీలకు తాను వస్తానని చెప్పకనే చెప్పారు. ఆనాడు.. మంత్రులు, అధికారులు పరిగెత్తారు.. పరిగెత్తించామన్నారు. మేం పని చేస్తామని, మీతో పని చేయిస్తామన్నారు. విజన్ 2020ని ఆనాడు చాలామంది ఎగతాళి చేశారని, ఇప్పుడు విజన్ 2047 టార్గెట్ అని గుర్తుచేశారు.ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నవారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. విష ప్రచారం చేస్తున్నవారికి కౌంటర్ ఇవ్వాల్సిన

మిగతా 2లో


## హైకోర్టులో అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురు

- బెయిల్ పిటిషన్ తిరస్కరణ
- సీబీఐ కేసులో పిటిషన్ కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు
- ఊహలు, కల్పనలతో కేసు పెట్టారన్న న్యాయవాది
- సీబీఐ అరెస్ట్ అవసరమే లేదంటూ వాదనలు



**న్యూఢిల్లీ:** మద్యం పాలసీ కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం కొట్టివేసింది. అలాగే.. బెయిల్ పిటిషన్ సైతం కోర్టు తిరస్కరించింది. ఎలాంటి కారణం లేకుండా అరెస్టు చేశారని, చట్టవిరుద్ధమని చెప్పలేమని కోర్టు పేర్కొంది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ నాయయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, ఎన్ హరిహరన్, రమేశ్ గుప్తా వాదనలు వినిపించారు. సీబీఐ కేసులో కేజ్రీవాల్ అరెస్టు చేయడం 'ఇన్సురెన్స్ అరెస్ట్' అని సింఘ్వీ వాదించారు. మద్యం పాలసీపై కేజ్రీవాల్‌తో పాటు అప్పటి ఎల్‌జీ అనిల్ బైజాల్ సైతం సంతకం చేశారని.. ఆ లాజిక్ ప్రకారం.. ఇందులో పాల్గొన్న మాజీ ఎల్‌జీ, బ్యూరోక్రాట్స్‌ని సైతం నిందితులుగా చేయాలన్నారు. ఊహలు, కల్పనలతో పట్టుకునేందుకు యత్నిస్తున్నారనరి కేజ్రీవాల్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. మనీలాండరింగ్ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చినప్పటికీ 'ఇన్సురెన్స్ అరెస్ట్' కారణంగా మళ్లీ మొదటి దశకు వచ్చారన్నారు. కుంభకోణంలో సూత్రధారి కేజ్రీవాల్ అని చెప్పేందుకు, ఆయన ప్రమేయంపై ప్రత్యక్ష సాక్ష్యాలు సీబీఐ ఎస్‌ఎస్‌పీ తెలిపారు. అరెస్టు చట్టవిరుద్ధం కాదని ట్రయల్ కోర్టు ఇప్పటికే నిర్ధారణకు వచ్చిందని తెలిపారు. కేజ్రీవాల్‌పై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసినంత మాత్రాన ముఖ్యమంత్రి బెయిల్‌పై విడుదలయ్యే అర్హత లేదని ఎస్‌ఎస్‌పీ సింగ్ పేర్కొన్నారు. 'ఇన్సురెన్స్ అరెస్ట్' అనే పదాన్ని ఉపయోగించడం సమర్థనీయం కాదని పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్ పరిణామాలపై మోడీ సమీక్ష..



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల అంశంపై చెలరేగిన హింసాత్మక ఘటనలు ఆ దేశ ప్రధాని షేక్ హసీనా రాజీనామాకు దారితీశాయి. ఈ క్రమంలో ఆమె ఢాకా నుండి పారిపోయి భారతదేశానికి చేరుకుంది. పొరుగు దేశం కావడంతో బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలను భారత్ నిశితంగా పరిశీలిస్తుంది. తాజాగా, ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈరోజు అత్యవసరంగా సమావేశమైంది.ఈ సమావేశంలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జైశంకర్, నిర్మలా సీతారామన్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులను ప్రధాని నరేంద్ర మోదీకి భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ వివరించారు. దీంతో తాజా పరిస్థితులు, స్థానికంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సమీక్ష జరిపినట్లు సమాచారం.మరోవైపు బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు, హసీనా రాజీనామా నేపథ్యంలో విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ హౌస్‌లో భారత విదేశాంగ మంత్రిని

మిగతా 2లో

## అగని హింసాకాండ 24 గంటలలో 100 మంది మృతి



**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్ లో ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ను వ్యతిరేకిస్తూ పై కొనసాగుతున్న ఆందోళనలను తారాస్థాయికి చేరాయి..గడిచిన 24 గంలలో చెలరేగిన హింసాకాండలో 100 మందికి పైగా మరణించారు. ఈ హింసాకాండలో ఓ హిందూ కౌన్సిలర్ కూడా చనిపోయాడు. రంగ్‌పూర్ సిటీ కౌన్సిలర్ హారధన్ రాయ్ హార ఇంటిపై ఆందోళనకారులు దాడి చేసి హత్య చేశారు. హిందువుల దేవాలయాలు, వారి ఇళ్లను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు నివేదికలలో పేర్కొన్నారు. నిరసనకారులు ఇస్కాన్, కాళీ దేవాలయాన్ని

మిగతా 2లో

## సెప్టెంబర్‌లో జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలు: కిషన్ రెడ్డి



**ఆర్‌ఎస్ పుర(జమ్మూ కశ్మీరు):** జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలు సెప్టెంబర్‌లో జరుగుతాయని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సోమవారం ప్రకటించారు. అభివృద్ధి క్రమం కొనసాగడానికి, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కేంద్ర పాలిత ప్రాంత ప్రజలకు పిలుపునిచ్చారు. ఐదేళ్ల క్రితం ఆగస్టు 5న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిన దరిమిలా జమ్మూ కశ్మీరులో

మిగతా 2లో

## సోషల్ మీడియాపై కుట్ర: ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ:** బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (క్రమబద్ధీకరణ) బిల్లు తీసుకురావడం ద్వారా డిజిటల్ మీడియా. సోషల్ మీడియా, ఒటిటి వేదికలు, వ్యక్తిగత హోదాలో రాసే, మాట్లాడేవారి 'గొంతు నొక్కేందుకు' మోడీ ప్రభుత్వం సిద్ధం అవుతోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సోమవారం ఆరోపించారు. అటువంటి చర్యలను దేశం సహించబోదని ఆమె స్పష్టం చేశారు.భావ ప్రకటన స్వాతంత్ర్యం, పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యం గురించి మహాత్మా గాంధీ(యంగ్ ఇండియా 1922), జవహర్‌లాల్ నెహ్రూ (1940 మార్చి) వ్యక్తం చేసిన అభిప్రాయాలను ప్రియాంక 'ఎక్స్' పోస్ట్‌లో పంచుకున్నారు. 'భావప్రకటన స్వాతంత్ర్యం, పత్రికా స్వేచ్ఛను మన పౌరులు పొందలేదనేందుకు అవి రెండు ఉదాహరణలు. వాటి కోసం లక్షలాది మంది ప్రజలు ఏళ్ల తరబడి పోరాడారు' అని ప్రియాంక తన పోస్ట్‌లో పేర్కొన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో ఏ ప్రభుత్వమూ పౌరుల స్వేచ్ఛను అణచివేయాలని ఎన్నడూ ఆలోచించదని ప్రియాంక అన్నారు.

## బంగ్లాదేశ్ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా..

- ఆర్మీ హెలికాప్టర్ లో ఇండియాకు రాక
- గత 15 రోజులుగా రిజర్వేషన్ల పై ఆందోళనలు
- ఘర్షణలు,కాల్పులలో 300మందికి పైగా మృతి
- ఇకపై ఆందోళకారులపై కాల్పులు జరపబోమన్న సైన్యం
- ఆర్మీ వ్యతిరేకతతో ప్రధాని పదవికి రాజీనామా
- పరిపాలన పగ్గాలను చేతిలోకి తీసుకున్న సైన్యం



**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేశారు. రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారడం, ప్రభుత్వాన్ని ఆర్మీ హెచ్చరించడంతో విధిలేని పరిస్థితిలో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశం విడిచి ఇండియాకు పయనమయ్యారు..(ఇది ఇలా ఉంటే ప్రభుత్వం ఉద్యోగాలలో రిజర్వేషన్లపై బంగ్లాదేశ్ లో అల్లర్లు చోటుచేసుకున్నాయి. ఈ అల్లర్లలో 300 మందికి పైగా మృతిచెందగా, పలువురికి గాయాలయ్యాయి.. షేక్ హసీనా రాజీనామా చేయాలనే డిమాండ్ నుంచి నిరసనకారులు ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఇటువంటి పరిస్థితుల

మిగతా 2లో

# అమెరికాకు మీరే ఆయువుపట్టు..





కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యమిస్తామని చెప్పారు. 'ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగింది.. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారు. వచ్చినా అది ఉండనే ఉండదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేని పోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం%ొ%' అని సీఎం ప్రకటించారు. మీ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్ఠంగా, సంపన్నంగా మార్చారని ప్రవాసులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలని స్వాగతించారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అమెరికాలోని ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలని ప్రవాసులకు సీఎం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని ఎన్నారైలు అభినందించారు. హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రణాళికలను అందరూ ప్రశంసించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభుత్వంతో కలిసి పాల్గొంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పాటలు, నృత్యాలతో కూడిన భారీ ప్రదర్శనను చిన్నారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి' అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్‌లు, హెల్త్‌కేర్, ఆర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ మహిళా పారిశ్రామికవేత్తలకు పెద్ద ప్రోత్సాహకంగా, అమెరికాకు చెందిన ప్రముఖ వాల్ష్ కర్రా హోల్డింగ్స్ సంస్థ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని వీ-హబ్ 5మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. అమెరికా పర్యటనలో భాగంగా న్యూయార్క్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో వాల్ష్ కర్రా హోల్డింగ్స్ సంస్థ ప్రతినిధులు - వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల ఒప్పందాలపై సంతకాలు చేశారు. రాబోయే ఐదేండ్లలో 100 మిలియన్ డాలర్ల (రూ.839 కోట్ల) పెట్టుబడులను తెలంగాణ కేంద్రంగా పురుడుపోసుకుంటోన్న స్టార్టప్ కంపెనీల్లో పెట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వాల్ష్ కర్రా హోల్డింగ్స్ సహ వ్యవస్థాపకులు ఫణి కర్రా, గ్రేగ్ వాల్ష్ ముఖ్యమంత్రి బృందానికి వివరించారు. బీ పంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణ లో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది.

హైదరాబాద్ లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది.. ఇరవై వేల మంది ఉద్యోగులుండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో నేడు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. అభివృద్ధిపథంలో హైదరాబాద్.. తెలంగాణ రాష్ట్రం ఉపాధి, ఉద్యోగ, వ్యాపార రంగాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. ఇప్పటికే కొత్త సంస్థలు, ఐటీ కంపెనీల రాకతో ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతూ వస్తున్నాయి. ఇందులో భాగంగానే మరో 15మందికి ఉపాధి కల్పించేందుకు కాగ్నిజెంట్ కొత్త సెంటర్ ను హైదరాబాద్ లో ప్రారంభించనుంది. గత ఏడాది తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం..ఆ కంపెనీ సీఈవో రవికుమార్, ప్రతినిధుల బృందంతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కాగ్నిజెంట్ క్యాంపస్ నిర్మాణం చేపట్టేందుకు సంస్థ ప్రణాళికను కూడా సిద్ధం చేసింది. దీని ఫలితంగా సుమారు 15 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది.

టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ తెలిపారు. హైదరాబాద్ లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగపడుతుం దని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. అమెరికాలో సీఎంతో రేవంత్ రెడ్డితో కంపెనీ ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. ఈసందర్భంగా ఐటి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని రేవంత్ రెడ్డి ఈసందర్భంగా తెలిపారు

**.హైదరాబాద్ తో పాటు మరి కొన్ని కేంద్రాల్లో..** హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్ని స్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడు తుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

# పరిస్థితులు మారాయి మీరూ మారండి

అవసరం ఉందన్నారు.

36 మందిని చంపేశారని ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారని దుయ్యబట్టారు. ఆ పేర్లు అడిగితే ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో భట్టిప్రోలు వ్యవహా రాన్ని వివరించారు. ఇలాంటి విషయాలపై రైట్ టైమ్‌లో చెప్పకపోతే ఫేక్ వ్యక్తులు సోషల్‌మీడియాలో ఇష్టానుసార ంగా బురద జల్లే అవకాశం ఉందన్నారు. ప్రతీ విషయాన్ని హ్యూమన్ యాంగిల్‌లో చూస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు సీఎం . వల్గర్ లాంగ్వేజ్ వాడడం, అధికారం ఉందని పెత్తందారిగా వ్యవహరించడం ఉండకూదన్నారు. ప్రతి నెలా ఒకటిన 'పేదల సేవలో' పేరుతో కొత్త కార్యక్రమం చేస్తున్నామన్నారు. మనందరం ప్రజల కష్టాలు తెలుసుకుని, పేదరికం లేని సమాజం కోసం పని చేయాలన్నారు. "మనం తీసుకునే నిర్ణయాల వల్ల వ్యవస్థలే మారే పరిస్థితి ఉంటుంది. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. మనమంతా కష్టపడితే 2047 నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్‌గా ఉంటాం. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగరాయబోతోంది.

ప్రజావేదికలో ఆనాటి సీఎం కలెక్టర్ల సదస్సు పెట్టి కూలగొట్టేశారు. విధ్వంసంతో పాటు పనిచేసే అధికారులను పక్కనబెట్టారు.. బ్లాక్ మెయిల్ చేశారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే దిల్లీలో ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన భావం కలిగే పరిస్థితిని తీసుకొచ్చారు. ఆ పరిస్థితిని నుంచి అందరు బయటపడి కొత్త దనంతో మెరుగైన ఫలితాలను అందించాలి" అని కలెక్టర్ల్ కు పిలుపు ఇచ్చారు..ఇక ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకానికి న్యాయం చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామన్న ఆయన.. వ్యవస్థలను బతికించాలనే ఉద్దేశంతోనే అన్నీ తట్టుకొని నిలబడ్డామన్నారు. అమరావతితో నేడు ప్రారంభమైన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం వల్ల రాష్ట్ర తీవ్రంగా నష్టపోయిందని, రాష్ట్రంలో పాలనా వ్యవస్థ దారుణంగా తయారైందని అన్నారు.

గత ప్రభుత్వం ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థలను కీలు బొమ్మలుగా మార్చిందని, దీంతో అన్ని వ్యవస్థలు దారుణంగా పతనం చెందాయన్నారు. వాటిని తిరిగి పటిష్ఠం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. %ఇందుకోసం అధికారులు వేగంగా, నిజాయితీగా పని చేయాలని కోరారు.

రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందని అంటూ మీరు చేసే పనిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర రాజకీయ నాయకుల నుంచి ఎదైన సమస్య తలెత్తినా, మంత్రుల శాఖలో ఏమైన లోపాలు కనిపించినా.. తమ దృష్టికి తీసుకురావలని కలెక్టర్లను కోరారు పవన్ కల్యాణ్. అధికారులు కార్యకలాపాలలో మంత్రుల జోక్యం లేకుండా చూస్తామన్నారు.. రాష్ట్ర అభివృద్ధికొసం జరిగే ఈ ఉద్యమాన్ని మాత్రం అధికారులు ఆపవద్దు అని అన్నారు. "బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలుగా మార్చింది. పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. పాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్ల పాలన తెలియజేసింది. గ్రామ పంచాయతీలను బలోపేతం చేసే దిశగా ముందడుగు వేస్తున్నాం. ఒకేరోజు రాష్ట్రంలో 13,326 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహిస్తున్నాం. పైలెట్ ప్రాజెక్టుగా మొదటగా పిఠాపురం నియోజకవర్గంలో చేపడతాం" అని పవన్ చెప్పారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవమానాలు భరించాం. వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను సైతం గత ప్రభుత్వం అవమానించింది. వ్యవస్థలను బలోపేతం చేయడంకోసం దెబ్బలు తిన్నాం, భరించాం. ఉ
మ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఏనాడూ ఇటువంటి ఇబ్బందులు పడలేదు. మా కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. అధికారం కట్టబెట్టారు. 164 అసెంబ్లీ స్థానాలు, 21 ఎంపీ స్థానాలతో, మంచి ఓటింగ్ శాతంతో చారిత్రాత్మక విజయం సాధించాం వ్యవస్థలను బ్రతికించాలని, వ్యవస్థలను బలోపేతం చేయాలని మేం అధికారంలోకి వచ్చాం. ప్రజాక్షేత్రంలో నిలబడి పోరాడాం. గెలిచాం. మంచి పాలన అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం.. మీ సూచనలు చాలా ముఖ్యం.. రాష్ట్ర విభజన అనంతరం అనేక అవమానాలు ఎదుర్కొన్నాం.

రాష్ట్ర సరిహద్దు కు రావాలంటే మమ్మల్ని అడ్డుకున్న పరిస్థితి. గతంలో ఏపీలో పనిచేయాలంటే ఐఏఎస్, ఐపీఎస్ లు పోటీ పడేవారు. కానీ, గత ఐదేళ్లలో ఏపీలో పనిచేయాలంటే కొంతమంది భయపడిపోయారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. గత ప్రభుత్వం పాలనను ఛిద్రం చేసింది. ఐఏఎస్, ఐపిఎస్ లను ఆటబొమ్మలు చేయడం బాధ కలిగించింది. పతనమైన వ్యవస్థను పటిష్ఠం చేస్తాం. ఇందుకోసం అధికారులు వేగంగా, నిజాయితీగా పని చేయాలి. రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుంది ఏపీ అనేది ఒకప్పుడు ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఉండేది..గత ఐదేళ్లుగా చేసిన విధ్వంసంతో ఇప్పుడు ఒక రాష్ట్రం ఎలా ఉండకూడదో అన్నదానికి ఉదాహరణగా ఏపీ నిలిచింది రాజ్యాంగాన్ని కాపాడడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనాదక్షత,అనుభవం, దార్శనికత నేర్చుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ కోసం మేము కష్టపడుతాం.

రాజ్యాంగాన్ని కాపాడటంలో మాకు చంద్రబాబు మార్గదర్శకత్వం అందిస్తారని మేం భావిస్తున్నాం. మా తరపున ఏమైనా తప్పులు ఉంటే అధికారులు తెలియజేయాలి. మేము సరిదిద్దుకుంటాం. ప్రత్యేకించి మా మంత్రుల శాఖలో ఏవైనా లోపాలు కనిపించినా.. మా దృష్టికి తీసుకురండి.. మేము వాటిని పరిష్కరిస్తాము. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపడతాం. మంచినీరు అన్ని గ్రామాలకు అందించడమే మా లక్ష్యం. 5,40,000 మంచినీటి కుళాయిలను కుటుంబాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం స్కిల్ సెన్సెస్ కోసం అధికారుల సలహాలు, సూచనలు అవసరం. వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం అధికారులు సూచనలు చాలా ముఖ్యం జవాబుదారీతనంతో కూడుకున్న ప్రభుత్వం వచ్చింది గ్రామసభలు ఏర్పాటు చేస్తాం. గ్రామ పంచాయతీలను బలోపేతంచేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది..ఇది ఒక మహత్కార్యం.

# బంగ్లాదేశ్ పరిణామాలపై మోడీ సమీక్ష..

కలిశారు. బంగ్లాదేశ్‌లో తాజా పరిస్థితులపై వీరిద్దరూ చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఇక పొరుగు దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా భారత్-బంగ్లా వాణిజ్యానికి తాత్కాలిక బ్రేక్ పడింది. నిత్యావసర వస్తువులు మినహా మిగిలిన వాణిజ్యం నిలిచిపోయింది. మన పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నెలకొన్న సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో జరుగుతోన్న పరిణామాలపై పలువురు మంత్రులతో చర్చించారు. ఈ సమావేశానికి కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలా సీతారామన్, కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షాతో పాటు మరికొందరు మంత్రులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు మోదీతో ప్రత్యేకంగా సమావేశమైన జై శంకర్ బంగ్లాదేశ్ పరిణమాలను వివరించారు. అంతర్యుద్ధం నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని భారత పౌరులను అప్రమత్తం చేసింది ఇండియన్ ఎంబసీ. అత్యవసరమైతే తప్ప బైటికి వెళ్లకూడదని అలర్ట్ చేసింది. హింసాత్మక వాతావరణం చల్లబడేవరకు బంగ్లాదేశ్‌కు వెళ్లవద్దని ఇక్కడున్నవారిని హెచ్చరించింది. ఢాకాలోని భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలంటూ ఎమర్జెన్సీ ఫోన్ నంబర్లు ఏర్పాటు చేసింది భారత విదేశాంగ మంత్రిత్వశాఖ. పొరుగుదేశంలో పరిణామాల్ని కూడా ఓ కంటి కనిపెడుతూ.. ఆచితూచి స్పందిస్తోంది మోదీ సర్కార్. ఇదిలా ఉంటే ప్రధానిగా రాజీనామా చేసిన అనంతరం షేక్ హసీనా భారతదేశానికి వచ్చారు. భారత్ తనకు "సురక్షితమైన ప్రదేశం"గా ఆమె పరిగణించారు. గత కొన్నేళ్లుగా షేక్ హసీనా, ఆమె ప్రభుత్వానికి భారత్ బలమైన మిత్రదేశంగా ఉంది. బంగ్లాదేశ్ అనేక ఈశాన్య భారత రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకుంటోంది, ఈ ప్రాంతాలు చాలావరకు తీవ్రవాద సమస్యలను ఎదుర్కొన్నాయి. హసీనా తన పదవీ కాలంలో బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే భారత వ్యతిరేక మిలిటెంట్ గ్రూపులపై చర్యలు తీసుకున్నారు. ఇది భారతదేశంతో బంగ్లాదేశ్ సంబంధాలను బలోపేతం చేసింది. అంతేకాదు భారత్ నుంచి బంగ్లాదేశ్ మీదుగా ఈశాన్య రాష్ట్రాలకు సరకులు రవాణా చేయడానికి హసీనా ప్రభుత్వం హక్కులను మంజూరు చేసింది. ఈ మద్దతు రెండు దేశాల మధ్య సంబంధాన్ని మరింత పటిష్టం చేసింది. ఇక షేక్ హసీనా 1996లో బంగ్లాదేశ్ ప్రధానిగా ఎన్నికైనప్పటి నుంచి భారతదేశంతో సన్నిహితంగా ఉన్నారు. ఆమె ఢాకా, దిల్లీల మధ్య సంబంధాలను సమర్థించారు. బంగ్లాదేశ్ కోసం 1971లో స్వాతంత్ర్య సమరంలో భారత్ నుంచి అందిన కీలకమైన మద్దతును 2022లో ఇండియా పర్యటన సందర్భంగా హసీనా గుర్తు చేసుకున్నారు. అయితే, ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీ (హసీనా పార్టీ)తో సన్నిహితంగా ఉండడం కాకుండా బంగ్లాదేశ్ ప్రజల విస్తృత ప్రయోజనాలకు భారత్ మద్దతు ఇవ్వాలని అక్కడి ప్రతిపక్షాలు విమర్శించాయి.

**బంగ్లాదేశ్‌లో అసలేం జరిగింది.?**

రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంతో కొన్నాళ్లుగా అట్టుడుకుతోంది బంగ్లాదేశ్. అధికార అవామీ లీగ్ కార్యకర్తలు ఒక వైపు.. ఆందోళనకారులు ఒకవైపు నిలబడి బంగ్లాదేశ్‌ను యుద్ధభూమిగా మార్చేశారు. ప్రభుత్వం కూడా ఈ ఘర్షణకు ఆజ్యం పోస్తూ.. యూనివర్సిటీలను మూసేయించింది. దీంతో నిరసన జ్వాల మరింతగా చెలరేగి నెక్స్ట్ లెవల్‌కి చేరింది. ఏకంగా జిల్లా జైలుకు నిప్పంటించి.. ఖైదీల్ని విడుదల చేయించి.. ఒక నేషనల్ టీవీ ఛానెల్‌పై దాడి చేసి.. దేశవ్యాప్త వీరంగం సృష్టించారు. ప్రధాని కార్యాలయాన్ని, బంగ్లాదేశ్ సెంట్రల్ బ్యాంకును ఎటాక్ చేశారు. బంగ్లాదేశ్‌లో 64 జిల్లాలుంటే 47 జిల్లాలకు వ్యాపించింది ఉద్యమం. ఏకంగా పోలీస్ చీఫ్ వెబ్‌సైట్లనే హ్యాక్ చేసి.. ప్రభుత్వ యంత్రాగాలకు బహిరంగ సవాల్ విసిరారు నిరసనకారులు. దాదాపు నెల రోజుల కిందట మొదలైన గొడవల్లో 300 మందికి పైగా చనిపోయారు. వందలాది మంది గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. మృతుల్లో డజన్లకొద్దీ పోలీసులు ఉన్నారంటే హింస ఏ స్థాయిలో పేట్రేగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. సిరాజ్‌గంజ్ పోలీస్ స్టేషన్‌పై జరిగిన మూకుమ్మడి దాడిలో ఏకంగా 13 మంది పోలీసులు సజీవదహనమయ్యారు.

## బంగ్లాదేశ్ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా..

నేపథ్యంలో బంగ్లాదేశ్ ఆర్మీ అధికారులు నిరసనకారులకు మద్దతు పలికారు. తాజాగా ఆందోళనకారులకు, పాలక ప్రభుత్వానికి మధ్య జరిగిన ఘర్షణలో ఆదివారం ఒక్క రోజే వంద మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో నిరసనకారులపై ఇకపై కాల్పులు జరపబోమని సైన్యం స్పష్టం చేసింది. మరోవైపు చర్చల కోసం ప్రధాని హసీనా చేసిన ప్రతిపాదనను విద్యార్థి నాయకులు తిరస్కరించారు. మీడియాకు అందిన సమాచారం ప్రకారం బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ (సీఏఎస్) ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లో అధికారులతో సమావేశమైన దరిమిలా ఇకపై నిరసనకారులపై ఒక్క బుల్లెట్ కూడా కాల్చబోమని ప్రకటించారు. అలాగే అధికార మార్పిడి అప్రజాస్వామికంగా జరిగితే బంగ్లాదేశ్ కూడా కెన్యాలా మారుతుందని వ్యాఖ్యానించారు. 1971 తర్వాత దేశంలో ఇదే అత్యంత హింసాత్మక నిరసన అని ఆయన పేర్కొన్నారు.

ఇదే సమయంలో నిరసనకారులు దేశవ్యాప్తంగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించాలని బంగ్లాదేశ్‌కు చెందిన ప్రొఫెసర్ నజ్ముల్ అహ్సన్ కలీముల్లా పిలుపునిచ్చారు. ఈ వ్యతిరేకతల మధ్య షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారు.. దీనిపై ఆర్మీ చీఫ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, తాము ప్రజాస్వామ్య ప్రభుత్వాన్నే ఆశిస్తున్నామని స్పష్టం చేశారు.. ఇదే సమయంలో పాలన పగ్గాలను తాము చేతిలోకి తీసుకున్నామని తెలిపారు.. త్వరలోనే ప్రజా పాలన ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా ఆమె సోదరితో కలిసి భారత్ లో ఆశ్రయం కోసం వస్తున్నట్లు సమాచారం.

## అగని హింసాకాండ 24 గంటలలో 100 మంది మృతి

కూడా ధ్వంసం చేశారు.. భక్తులపై దాడి చేశారు. ఆ తర్వాత ప్రాణాలు కాపాడుకునేందుకు పారిపోవాల్సి వచ్చింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన హింసాకాండకు సంబంధించిన రాజకీయ, మతపరమైన అంశాలు కూడా ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. వివిధ చోట్ల ప్రభుత్వ మద్దతుదారులు, ప్రతిపక్షాల మధ్య హింసాత్మక ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ హింసాకాండలో ఇప్పటి వరకు 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పొరుగు దేశంలో జరుగుతున్న తాజా హింసాత్మక సంఘటనల దృష్ట్యా బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న తమ పౌరులందరూ జాగ్రత్తలు పాటించాలని.. వారి కదలికలను పరిమితం చేయాలని భారతదేశం సూచించింది. తదుపరి ఆదేశాల వరకు బంగ్లాదేశ్‌కు వెళ్లవద్దని భారత్ తన పౌరులను కోరుతూ కొత్త సలహాను జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో భద్రతా బలగాలు, ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారుల మధ్య ఆదివారం జరిగిన ఘర్షణల్లో 14 మంది పోలీసులతో సహా కనీసం 97 మంది మరణించారని ఢాకా నుండి వచ్చిన నివేదికలు తెలిపాయి.

అధికారులు మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూ విధించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు 'ఫేస్‌బుక్', 'మెసెంజర్', 'వాట్సాప్', 'ఇన్‌స్టాగ్రామ్'లను మూసివేయాలని ప్రభుత్వ సంస్థలు ఆదేశించాయి. 4G ఇంటర్నెట్‌ను మూసివేయాలని మొబైల్ ప్రొవైడర్‌లను ఆదేశించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో నిరసనల పేరుతో విధ్వంసానికి పాల్పడుతున్న వారు విద్యార్థులు కాదని, ఉగ్రవాదులేనని, అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రధాని హసీనా ప్రజలను కోరారు. నిరసనల కారణంగా ఢాకాలోని చాలా దుకాణాలు, మాల్స్ మూతబడ్డాయి. ప్రధానమంత్రి షేక్ హసీనా తన వ్యక్తిగత నివాసం గణభబన్‌లో భద్రతా వ్యవహారాలపై జాతీయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి... తాజా పరిస్థితిని సమీక్షించారు. నిరసనల పేరుతో విధ్వంసానికి పాల్పడే వారు విద్యార్థులు కాదు.. ఉగ్రవాదులని షేక్ హసీనా అన్నారు. ఆందోళన కారులకు గట్టి సమాధానం ఇవ్వాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. అయితే బంగ్లాదేశ్‌ని 15 ఏళ్లకు పైగా పాలిస్తూ ఈ ఏడాది జనవరిలో వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చిన హసీనాకు ఈ నిరసనలు పెను సవాలుగా మారాయి. బంగ్లాదేశ్ అట్టుడుకుతోంది. ఆ దేశంలో చెలరేగిన నిరసన జ్వాలలు ఇంకా ఆరలేదు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్ అల్లకల్లోలమవుతోంది.

నిరసనలను అణిచివేసేందుకు పోలీసులు టియర్ గ్యాస్, స్టన్ గ్రెనేడ్లను కూడా ప్రయోగించాల్సి వస్తోందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో దేశవ్యాప్త కర్ఫ్యూ విధించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఉన్న ఇండియన్ ఎంబసీ భారతీయులను అప్రమత్తం చేసింది. రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమాలతో బంగ్లాదేశ్ అట్టుడుకుతోంది. ఆదివారం అధికార పార్టీ మద్దతుదారులకు, ఆందోళనకారుల మధ్యన జరిగిన ఘర్షణలతో బంగ్లాదేశ్ రణరంగాన్ని తలపిస్తోంది. ఈ హింసాత్మక ఘటనల్లో 90 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వందలాది మందికి గాయాలయ్యాయి. మరణించినవారిలో 14 మంది పోలీసులు ఉన్నారు. వీరిలో 13 మంది పోలీసులు సిరాజ్ గంజ్ పోలీస్ స్టేషన్ పై జరిగిన దాడిలో సజీవదహనమయ్యారు. ఆందోళనలో ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు ధ్వంసమయ్యాయి. మంత్రుల ఇళ్లకు నిప్పు పెట్టారు. నిరసనకారులు పలుచోట్ల వాహనాలను తగలబెట్టారు. రాజధాని ఢాకా ప్రాంతంలో వేల మంది విద్యార్థులు రోడ్ల మీదకొచ్చి విధ్వంసం సృష్టించారు.

నిరసన తెలపడం, షాపులకు నిప్పు పెట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్, స్టన్ గ్రనేడ్స్ కూడా ఉపయోగించారు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో దేశవ్యాప్త కర్ఫ్యూ విధించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గత నెలలో నిరసనలు మొదలుకాగా.. దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూను విధించడం ఇదే తొలిసారి. మరోవైపు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, మొబైల్ ఇంటర్‌నెట్ సేవలపై సైతం ఆంక్షలు విధించారు. 4జీ సేవలు నిలిపివేయాలని టెలికాం ఆపరేటర్లను ఆదేశించింది. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం 1971లో జరిగిన యుద్ధంలో అమరులైన వారి వారసులకు 30 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై ఆ దేశంలో కొంతకాలంగా విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ రిజర్వేషన్లు ఎత్తివేసి ప్రతిభ ఆధారంగా ఉద్యోగాల భర్తీ చేయాలని ఆందోళన చేస్తున్నారు.

గత నెలలో రేగిన హింసాత్మక ఘటనల్లో దాదాపు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వం చర్చల కోసం ఆహ్వానించినా ఆందోళనకారులు తోసిపుచ్చారు. ఈ క్రమంలోనే ఆదివారం నుంచి శాసనోల్లంఘన ఉద్యమానికి పిలుపునిచ్చిన నిరసనకారులు రెచ్చిపోయారు. దేశవ్యాప్తంగా విధ్వంసం సృష్టించారు. అంతేకాకుండా ప్రధాని హసీనా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు ప్రధానమంత్రి షేక్ హసీనా తన వ్యక్తిగత నివాసం గణభబన్‌లో భద్రతా వ్యవహారాలపై జాతీయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి తాజా పరిస్థితిని సమీక్షించారు.

నిరసనల పేరుతో విధ్వంసానికి పాల్పడే వారు విద్యార్థులు కాదు.. ఉగ్రవాదులని షేక్ హసీనా అన్నారు. ఆందోళన కారులకు గట్టి సమాధానం ఇవ్వాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. అయితే బంగ్లాదేశ్‌ని 15 ఏళ్లకు పైగా పాలిస్తూ ఈ ఏడాది జనవరిలో వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చిన హసీనాకు ఈ నిరసనలు పెను సవాలుగా మారాయి.

**బంగ్లాదేశ్‌లోని భారత పౌరులను.. అప్రమత్తం చేసిన ఇండియన్ ఎంబసీ**

బంగ్లాదేశ్‌లో మళ్లీ చెలరేగిన హింస నేపథ్యంలో కొనసాగుతున్న పరిణామాల దృష్ట్యా తదుపరి నోటీసు వచ్చే వరకు బంగ్లాదేశ్‌కు వెళ్లవద్దని భారతీయ పౌరులకు సూచించింది. అంతేకాదు ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయ పౌరులందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని ఇండియన్ ఎంబసీ అలర్ట్ జారీ చేసింది. బయటకు వెళ్ళే విషయంలో పరిమితులు పాటించాలని సూచించింది. భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని సూచించింది. సిల్హట్ లోని అసిస్టెంట్ హైకమిషన్ ఆఫ్ ఇండియా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. ఢాకాలోని భారత హైకమిషన్‌ను వారి అత్యవసర ఫోన్ నంబర్ల 8801958383679, 8801958383680, 8801937400591: MEA ద్వారా సంప్రదించాలని సూచించింది.


## సెప్టెంబర్‌లో జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలు: కిషన్ రెడ్డి

పాకిస్తాన్, దాని నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కట్టడయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. జమ్మూ కశ్మీరులో ఉగ్రవాదాన్ని బలపరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన పాకిస్తాన్‌ను హెచ్చరించారు. జమ్మూ కశ్మీరులో బిజెపి ఎన్నికల ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న కిషన్ రెడ్డి 370వ అధికరణ రద్దు ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మూ శివార్లలోని బనా సింగ్ స్టేడియంలో బిజెపి నిర్వహించిన ఏకాత్మ మహోత్సవంలో ప్రసంగించారు. బిజెపి జాతీయ ప్రధాన కర్యదర్శి, జమ్మూ కశ్మీరు ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్, జమ్మూ కశ్మీరు బిజెపి అధ్యక్షుడు రవీందర్ రైనా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్టికల్ 370 రద్దు, బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని విస్తరించడం వంటి మార్పులను తీసుకువచ్చిన బిజెపికి పూర్తి మెజారిటీతో జమ్మూ కశ్మీరు ప్రజలు పట్టం కడతారని ఆశిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

ప్రతిపక్ష కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతూ పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదం ద్వారా జమ్మూ కశ్మీరుకు చావులను, విధ్వంసాన్ని తీసుకువచ్చిన ఆర్టికల్ 370ని మళ్లీ అమలు చేస్తామని ఆ పార్టీలు చెబుతున్నాయని ఆయన అన్నారు. మళ్లీ ఆర్టికల్ 370ని అమలు చేస్తామని చెబుతున్న ప్రతిపక్షాలకా లేక జమ్మూ కశ్మీరును అభివృద్ధి పథంలో అగ్ర స్థానంలో నిలబెట్టి, శాంతి, సౌభాగ్యాలను కల్పించాలని భావిస్తున్న బిజెపికి పట్టం కడతారో ప్రజలే నిర్ణయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

## శివనామ స్మరణలతో మార్మోగిన చందిప్ప మరకత శివాలయం





**శంకర్‌పల్లిఆగస్టు 05 (డైలీ రిపోర్ట్):** శ్రావణ మాసం తొలి సోమవారం కావడంతో దేవాలయాలన్నీ శివనామ స్మరణతో మార్మోగాయి. శంకర్‌పల్లి మండలంలోని చందిప్ప మరకత శివాలయంలో తెల్లవారుజామున నుంచే భక్తులు దర్శనం కోసం వేచి ఉన్నారు. శ్రావణమాసం ఈ సోమవారం నుంచి ప్రారంభం కావడం భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని స్వామివారికి అభిషేకం చేయడానికి పోటీపడ్డారు. ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలభైరవ స్వామికి పూజలు నిర్వహించి ఆలయంలోకి ప్రవేశించి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి అభిషేకాలు కొనసాగగా భక్తులకు మరో క్యూలైన్ ద్వారా దర్శనం కల్పించారు. ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో ఒకవైపు మారుమ్రోగగా.. మరోవైపు భజన మండలి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి. స్వామి వారిని కీర్తిస్తూ.. నిరంతరం భజనకార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు దేవాలయానికి తరలిరావడంతో ఆలయం పరిసర ప్రాంతాల వరకు కేవలం ద్విచక్ర వాహనాలను మాత్రమే అనుమతించారు. ఇతర వాహనాలు అన్నింటినీ గ్రామపంచాయతీ సమీపంలోనే నిలిపివేశారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన పూజారి సాయి శివ పాల్గొన్నారు.

## భారీ బంగారం చోరీ కేసును ఛేదించిన పోలీసులు..

- రూ.2.10 కోట్ల విలువైన బంగారం అభరణాలను స్వాధీనం...
- నిందితుడు అరెస్ట్
- మధ్య ప్రదేశ్‌కు చెందిన ముఠాగా వెల్లడి
- ఎస్పీ రూపేష్





**సంగారెడ్డి, ఆగస్టు 05(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీసులు భారీ బంగారం చోరీ కేసును ఛేదించారు. జులై 26న అర్ధరాత్రి జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద కోహినూర్ దాబాలో నిలిపిన ట్రావెల్స్ బస్సు నుంచి చోరీ చేసిన రెండు కోట్ల 10 లక్షల రూపాయల విలువైన మూడు కిలోల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. దీనితో పాటు చోరీకి పాల్పడిన నిందితుడినిఅరెస్టు చేశారు. జహీరాబాద్ పట్టణంలోని పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ముంబయి నుంచి హైదరాబాద్కు వచ్చి బంగారు దుకాణాలకు నగలు సరఫరా చేసే వ్యక్తులను అనుసరిస్తూ మధ్యప్రదేశ్కు చెందిన దొంగల ముఠా బస్సులో భారీ బంగారు ఆభరణాల చోరీ చేసిందని చెన్నూరి రూపేష్ చెప్పారు. మధ్యప్రదేశ్లోని దార్ జిల్లాకు చెందిన నిందితుడు మాసూమ్ అలియాస్ ముఖిమ్ మరో నలుగురు వ్యక్తులతో కలిసి హైదరాబాద్ నుంచి నగల వ్యాపారిని బస్సులో అనుసరిస్తూ సత్వార్ వద్ద దోపిడీకి పాల్పడ్డారని చెప్పారు.

**- చెన్నూరి రూపేష్, సంగారెడ్డి జిల్లా ఎస్పీ**

నిందితుడు మరోసారి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతానికి వచ్చి మళ్లీ చోరీ చేసేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. భారీ చోరీ రికవరీ కేసును ఛేదించిన జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ శివలింగం, ఎస్సైలను ఎస్పీ రూపేష్ అభినందించి నగదు రివార్డులను అందజేశారు.'సంగారెడ్డి జిల్లా సత్వార్‌లో ట్రావెల్స్ బస్సులో రెండు కోట్ల రూపాయల విలువ గల మూడు కిలోల బంగారాన్ని దొంగతనం చేశారు. సీసీటీవీ ఫుటేజీ ద్వారా కేసును ఛేదించాం. నిందితుడిని గుర్తించిన తర్వాత మళ్లీ ఆ దొంగ చోరీ చేసిన బంగారాన్ని విక్రయించడానికి ప్రయత్నించాడు. దానితోపాటు మళ్లీ ఇంకో చోరీ చేయడానికి సంగారెడ్డి జిల్లాకు వచ్చాడు. ఆ టైంలో నిందితుడిని పట్టుకున్నాం. చోరీకి గురైన మొత్తం రూ. 2.10 కోట్లు విలువైన మూడు కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నాం. మధ్యప్రదేశ్కు చెందిన దార్ గ్యాంగ్ చోరీలకు పాల్పడింది.



## స్వచ్ఛదనం-పచ్చదనం' నిర్లక్ష్యం చేయొద్దు: మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్





**శంకర్‌పల్లి ఆగస్టు05: (డైలీరిపోర్ట్):** 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయొద్దని శంకర్‌పల్లి మున్సిపల్ ఛైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని జెండా ఊపి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల్లో స్వచ్ఛత, పరిశుభ్రత, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నిషేధం వంటి విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు అవగాహన కలిగేలా ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలన్నారు. యువత, విద్యార్థులు, మహిళా సంఘాలు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలను వాలంటీర్లుగా నియమించి శ్రమదాన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ తో కలిగే అనర్థాలను తెలియజేసేలా గోడలకు పెయింటింగ్స్ వేయించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ, నీటి శుభ్రత వంటి విషయాలపై రోజువారీ కార్యాచరణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించి నిర్మాణానికి 15-20 రోజుల్లో అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతా లలో నిరంతరం పారిశుధ్య పనులను కొనసాగించాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా గుంతలను పూడ్చాలని సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యా సరచన పోటీలను నిర్వహించాలన్నారు. వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున, వాటికి ని యంత్రణ శస్త్రచికిత్స చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటితోపాటు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- ఇంట్లో చెత్తను మునిసిపల్ వాహనాల లోనే వేయాలి. - ఆరుబయట చెత్త వల్లే అనర్థాలు. - ఆరు బయట చెత్త వల్ల కుక్కలు పందుల స్వైర విహారం.





**సంగారెడ్డి ఆగస్టు 05(డైలీ రిపోర్ట్) :** లిసంగారెడ్డి 33 వ వార్డులో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు.గ్రామాలు పట్టణాలలో స్వచ్ఛదనం.. పచ్చదనం పెంపొందించడం కోసం.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ఐదు రోజులపాటు , జిల్లా లోని అన్ని గ్రామాలు, పట్టణాలలో నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డులో మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు పరిశుభ్రంగా ఉంటే సరిపోతుందని ఇంట్లో చెత్త ఎక్కడ వేసినా ఏమీ కాదని భావించి చెత్తను మున్సిపల్ వాహనాలలో కాకుండా ఆరు బయట వేస్తున్నారని దీంతో గ్రామాలు పట్టణాలలో దోమలు వ్యాపించింది చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా అనేకరకాల సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. ఆరు బయట చెత్త వేయడం వల్ల దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులతోపాటు గ్రామాలలో పట్టణంలో కుక్కలు పందులు స్వైర విహారం వల్ల అనేక రకాల సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. దీని అంతటికి కారణం ఆరు బయట చెత్త వేయడమే అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరుబయట చెత్త వేయకుండా మున్సిపల్ , గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనాలలో మాత్రమే చెత్తను వేయాలన్నారు ఎవరైనా ఆరు బయట చెత్త వేస్తే వారికి ఆరుబయట చెత్త వేయకుండా చూడాల్సిన బాధ్యత ఆయా కాలనీల ప్రజల కు ఉంది అన్నారు. ఐదు రోజులలో పట్టణంలో గుర్తించిన 64 చెత్త నిల్వ ఉన్న ప్రాంతాలు నుండి చెత్తను మొత్తం మున్సిపల్ సిబ్బంది తొలగించేల పటిష్ట ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది చెత్తను తొలగించిన తర్వాత ఆయా ప్రాంతాలలో తిరిగి చెత్త వేయకుండా చూడాల్సిన బాధ్యత ఆయా కాలనీల ప్రజలదేనని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 33 వ వార్డులో మొక్కలు నాటడం తో పాటు స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఐదు రోజులలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రై నీ కలెక్టర్ మనోజ్, 33 వ వార్డు కౌన్సెలర్ నాగరాజు, మునిసిపల్ డిఈ, ఇంతియాజ్, ఆర్ పి లు, పట్టణ సమాఖ్య మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నరు.

## సంగారెడ్డి పట్టణంలోని బిసి గురుకుల పాఠశాల, కళాశాలల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- పాఠశాలలు, కళాశాలలో పచ్చదనం పెంపొందించాలి.
- గురుకుల పాఠశాల కళాశాలలో ప్రతిరోజు చెత్తను తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశం.







**సంగారెడ్డి బ్యూరో ఆగస్టు05 (డైలీ రిపోర్ట్) :** సంగారెడ్డి పట్టణం లోని బీసీ గురుకుల బాలుర, బాలికల పాఠశాల, కళాశాలలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు సంగారెడ్డి ప్రశాంత్ నగర్, నలంద నగర్‌లో గల మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల, నలందన నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల , మల్లికార్జున్ నగర్ కల్వకుంట రోడ్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల (బాలికల )లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల లోని వంటశాల లను ,తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలు, కళాశాలలో స్వచ్ఛదనం పచ్చదనం పాటించాలని అన్నారు. ప్రతిరోజు పాఠశాలలో గల చెత్తను డంప్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను, కలెక్టర్ ఆదేశించారు . కళాశాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ఆయా పాఠశాలలు కళాశాలల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ లకు ఆదేశించారు. విద్యార్థుల ఆసక్తి అభిరుచులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు, డిజిటల్ క్లాసులు ద్వారా విద్యాబోధన జరుగుతుందా లేదా అడిగి తెలుసుకున్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడే చదువుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ ప్రభాకర్, ప్రిన్సిపల్స్ రజిని, సంతోష్, మునిసిపల్ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాస్తులో ఉన్న పొజిషన్ పట్టాలు వెంటనే మంజూరు చేయాలి

### - కలెక్టరేట్ ఎదుట నిరసన గళం: బి కే ఎం యూ




**సంగారెడ్డి జిల్లా ,ఆగస్టు 05( డైలీ రిపోర్ట్) :** ఖాస్తులో పొజిషన్ పట్టాలు మంజూరు చేయాలంటు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ నాయకులు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన గళం విప్పారు.వివరాల్లోకి వెళ్తే సంగారెడ్డి జిల్లా సదాశివ పట్టణంలోని సిద్దాపూర్ కాలనీలో సర్వే నెంబర్ 260″ లో గత ఆరు సంవత్సరాల క్రితం పూరి పాకలు వేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. కాలనీలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకున్నా అన్ని రకాల ఇబ్బందులు పడుతూ అక్కడే జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి మద్దతుగా భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ నాయకులు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాస్తులో ఉన్న పొజిషన్ పట్టాలు మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో దఫాలుగా మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది .ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించి ఖాస్తు లోఉన్న పొజిషన్ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్యదర్శి తాజుద్దీన్, ఉపాధ్యక్షురాలు, పెద్దాపురం వినోద తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై కులబ్ గూర్‌లో గ్రామ సభ


- గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రణాళికబద్ధ కృషి
- గ్రామ ప్రత్యేక అధికారి, డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మీ



**సంగారెడ్డి ఆగస్టు 05(డైలీ రిపోర్ట్) :** పలు సమస్యలను సభ దృష్టికి తెచ్చిన గ్రామస్తులు పర్యటించి సమస్యలు తెలుసుకున్న అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీటి నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం మొదటి రోజు సందర్భంగా సంగారెడ్డి మండల పరిధిలోని కులబ్ గూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ప్రత్యేక అధికారి, సంగారెడ్డి మండల తహశీల్దారు జయలక్ష్మి హాజరై 5 రోజుల ప్రణాళికను గ్రామస్తుల సమక్షంలో గ్రామసభలో వివరించడం జరిగింది. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. రోడ్లు, మురికి కాలువలు, వీది లైట్లు, మంచి నీటి విడుదల, పారిశుద్ధ్యం తదితర అంశాలపై చర్చించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయా ప్రాంతాలను సందర్శించారు గ్రామంలో కుక్కల బెడద ఉందని వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. మొరం పోసి దెబ్బ తిన్న రోడ్లు బాగు చేయాలని కోరారు. సంగారెడ్డి పట్టణంలో సేకరించిన చెత్తను ఎలాంటి రక్షణ కవర్లో లేకుండానే ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సదాశివనగర్ మీదుగా తరలిస్తున్నారని దీని ద్వారా మేము ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని గ్రామసభలో పలువురు తెలియజేశారు. సదాశివనగర్ వద్ద ప్రత్యేకంగా బస్సు రిక్వెస్ట్ స్టాప్ ను ఏర్పాటు చేసి ఇబ్బందిని పరిష్కరించాలని గ్రామస్తులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ వార్డు సభ్యులు పి.కృష్ణ, జావేద్, కో ఆప్షన్ మెంబర్ ఇసాక్, పంచాయతీ కార్యదర్శి గణేష్, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గేమ్ ఛేంజర్.. మళ్ళీ టెన్షన్ మొదలైంది




దర్శకుడు శంకర్ మొత్తానికి "గేమ్ చేంజర్" పైన దృష్టి సారించారు. ఇప్పటికే విడుదలైన "భారతీయుడు 2" చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో, ఈ సీనియర్ డైరెక్టర్ ఇప్పుడు "గేమ్ చేంజర్" చిత్రాన్ని హిట్ చేయడం కోసం కష్టపడుతున్నారు. ఫ్యాన్స్ లో కూడా ఈ సినిమాపై ఎన్ని రకాల అనుమానాలు ఉన్నా కూడా రామ్ చరణ్ పైనే నమ్మకం పెట్టుకున్నారు. "గేమ్ చేంజర్" చిత్రం మొదట సినిమా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచింది. కానీ ఆ తరువాత ప్రమోషన్ విషయంలో అంత స్పీడ్ గా లేకపోవడంతో బజ్ తగ్గుతూ వస్తోంది. ఈ సినిమా షూటింగ్ దశకు చేరుకుంది అనే లోపే ఇంకా కొంత షూటింగ్ మిగిలి ఉందని మేకర్స్ నుంచి కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం శంకర్, హైదరాబాద్‌లో ఈ షూటింగ్‌ను పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సుమారు 15 రోజులు పాటు షూటింగ్ మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ షూటింగ్ కోసం శంకర్ కొత్త లొకేషన్స్‌ను పరిశీలిస్తున్నారు. అయితే, ఈ చిత్రం షూటింగ్ పూర్తయిన వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా మొదలవుతాయని, శంకర్ ఈ సంవత్సరం చివర డిసెంబర్ లో "గేమ్ చేంజర్" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్లు ఇటీవల నిర్మాత దిల్ రాజు కూడా ఒక క్లారిటీ ఇచ్చారు. ఇక లేటెస్ట్ టాక్ ప్రకారం సినిమా అనుకున్న సమయానికి రాకపోవచ్చుట. డిసెంబర్ లో మిస్సయితే సంక్రాంతికి రావడానికి ఛాన్స్ లేదు. ఆల్రెడీ మెగాస్టార్ విశ్వంభర తో వస్తున్నాడు. ఇక సమ్మర్ ను టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రాజసాబ్ ఏప్రిల్ లో వస్తుండగా ఆ తరువాత విజయ్ దేవరకొండ 12వ సినిమా రానుంది. దీంతో ఎవరితోనూ క్లాష్ లేకుండా మార్చిలో రిలీజ్ చేయాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే ఈ విషయంలో ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

మొత్తం మీద, శంకర్ తన కెరీర్‌లో తిరుగులేని హిట్ సాధించాలని, "గేమ్ చేంజర్"తో పాన్ ఇండియా స్థాయిలో విజయాన్ని అందుకోవాలని సంకల్పించారు. "గేమ్ చేంజర్" చిత్రంతో ప్రేక్షకులను మళ్లీ మెప్పించాలనుకుంటున్న శంకర్, ఈ సినిమా విడుదల తర్వాత "భారతీయుడు 3" పై దృష్టి సారించాలని ప్లాన్ చేస్తున్నారు. భారతీయుడు 2 అంచనాలను అందుకోకపోయినా, శంకర్ " భారతీయుడు 3 పై పూర్తిగా నమ్మకంతో ఉన్నారు. మరి ఆయన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి కలెక్షన్లు అందుకుంటాయో చూడాలి.

# తంగళన్ మాళవిక టూమచ్ వైల్డ్ బిజిలీ




చియాన్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటించిన తంగళన్ ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఒకటి. కథానాయకుడు విక్రమ్ ఈ సినిమాలో మాస్ రగ్గ్ డ్ పాత్రలో కనిపించనున్నాడు. పోస్టర్లకు ఇప్పటికే అద్భుత స్పందన వచ్చింది. ఆగష్టు 4న మాళవిక పుట్టినరోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసారు. అడవిలో బిజిలీ వేటాడేందుకు వెతుకుతున్నట్టుగా క్రూరంగా కనిపిస్తోంది. ఈ పాత్ర పేరు ఆరతి. ఇది కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో సాగే కథాంశం. అక్కడ స్థానిక గిరిజనులు పూజించే దేవత చుట్టూ కథ తిరుగుతుంది. తాజాగా మాళవిక పోస్టర్ ని షేర్ చేసిన నిర్మాతలు ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చారు. ఆమె ఉనికిని ప్రశ్నించే ధైర్యం ఎవరికైనా ఉందా..! ఆమె ఆగ్రహానికి గురైంది. మా దృఢమైన ఉగ్రమైన ఆరతి- మాళవిక ఎం.కి పుట్టినరోజు శుభాకాంక్షలు..అని రాసారు.ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్ లోకి దూసుకెళ్లింది. ట్రైలర్‌లో ఇంటెన్సిటీ ఆకట్టుకుంది.

ఇది యూట్యూబ్‌లో 10 మిలియన్లకు పైగా వీక్షణలను సంపాదించింది. భారీ అంచనాల నడుమ కొన్ని వారాల్లో విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రం సెన్సార్ కూడా పూర్తయింది. సెన్సార్ బోర్డ్ నుండి సర్టిఫికేట్ పొందింది. ఆగస్ట్ 15 న థియేటర్లలో విడుదల చేయడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.బ్రిటీష్ పాలనలో బ్రిటిష్ అధికారులు కోలార్ పొలాలలో బంగారం వేట ప్రారంభించి, గని నుంచి వెలికితీత కోసం స్థానిక గిరిజనులను నియమించాక ఏం జరిగిందన్నది ఈ సినిమా కథాంశం. కోలార్ మైన్స్ లో పని చేసే గిరిజన తెగ నాయకుడిగా విక్రమ్ కనిపిస్తారు.

బంగారం ముసుగులో మరొక తెగతో వివాదంలో చిక్కుకున్నాక పోరాటాలను ఇందులో ఆవిష్కరిస్తున్నారు. తన ప్రజలను రక్షించడానికి అంకితమయ్యే భయం భీతి అన్నదే లేని నాయకుడిగా విక్రమ్ పాత్ర ఎమోషన్ ని రగిలిస్తుంది. ఈ పాత్ర కోసం అతడి మేకోవర్ మైమరిపించింది. ట్రైలర్‌లో విల్లులు, కత్తులు, ఈటెలతో కూడిన యాక్షన్ సీక్వెన్స్‌లు హైలైట్ అయ్యాయి. బ్లాక్ పాంథర్‌తో విక్రమ్ పోరాటం ఆసక్తిని కలిగించింది. దర్శకుడు పా రంజిత్ తంగలన్ ట్రైలర్ ద్వారా తన సినిమా విశ్వంలోని చారిత్రక సంఘటనలను అద్భుతంగా చిత్రీకరించాడు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మాత కెఇ జ్ఞానవేల్ రాజా- నీలం ప్రొడక్షన్స్‌తో కలిసి పా రంజిత్ నిర్మిస్తున్నారు. పార్వతి తిరువోతు ,మాళవిక మోహనన్ తంగలన్‌లో కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాష్ కుమార్.

# సంయుక్త.. నిండైన చీరలో ఎంత గ్లామరో..



సంయుక్త మీనన్ టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ ను అందుకుంటోంది. తెలుగులో ఆమెకు "భీమ్లా నాయక్" సినిమా ద్వారా పెద్ద బ్రేక్ వచ్చింది. ఈ సినిమాలో ఆమె తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా విజయంతో, సంయుక్తకు టాలీవుడ్‌లో వరుసగా మంచి అవకాశాలు లభించాయి. "భీమ్లా నాయక్" తర్వాత సంయుక్త "బింబిసార", "సార్", "విరూపాక్ష" వంటి చిత్రాలలో నటించి బ్లాక్ బస్టర్ హిట్లు అందుకుంది. ఈ విజయాలతో సంయుక్త టాలీవుడ్‌లో ఒక గోల్డెన్ బ్యూటీగా మారిపోయింది. చాలా తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరైంది. ప్రస్తుతం నిఖిల్ సరసన "స్వయంభూ" చిత్రంలో నటిస్తూ, మరోసారి తన ప్రతిభను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉంది. సంయుక్త టాలీవుడ్‌లో మాత్రమే కాకుండా మాలీవుడ్‌లో కూడా తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకుంది. ఈ బ్యూటీ ఇటీవలే బాలీవుడ్‌లో కూడా అడుగు పెట్టింది. చరణ్ తేజ్ ఉప్పాలపాటి దర్శకత్వంలో రూపొందుతున్న "మహారాగ్ని" సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన గ్లింప్స్‌లో ఆమె కారు రేసింగ్ సీక్వెన్స్‌లో, గ్లామరస్ లుక్‌లో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, సంయుక్త సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్‌తో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటుంది. తన ఫోటోషూట్స్ ద్వారా ఆమె గ్లామర్ షో చేస్తూ అభిమానులను అలరిస్తుంది. ఏ దుస్తులలోనైనా, అది చీరల్లోనైనా, మోడ్రన్ డ్రెస్సుల్లోనైనా, ఆమె తన అందం, క్యూట్ నెస్‌ను ఏ మాత్రం తగ్గకుండా చూపిస్తుంది. ఈ మధ్య కాలంలో ఆమె షేర్ చేసిన గ్రీన్ కలర్ కలర్ ప్లెయిన్ శారీలో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటోల్లో ఆమె స్లీవ్ లెస్ బ్లౌజ్‌తో, క్రేజీ నెక్ సెట్ ధరించి స్టన్నింగ్ లుక్‌లో కనిపిస్తోంది. శారీ పైటను కాస్త పక్కకు వేసుకుని, ఎద అందాలను హైలైట్ చేస్తూ క్లాసీగా కనిపిస్తూ, మరింత గ్లామర్‌ను చూపిస్తోంది. అందం విషయంలో సంయుక్త తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను సొంతం చేసుకుంది. సినిమాలతో మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో కూడా తన అభిమానులను పెంచుకుంటూ, ప్రతి రోజూ కొత్త కొత్త ఫాలోవర్స్‌ను పొందుతోంది. మరి ఆమె కెరీర్ కు ఈ క్రేజ్ ఎంతవరకు హెల్ప్ అవుతుందో చూడాలి.

# మహేష్ నుంచి అఖిల్ వరకు.. గెట్ రెడీ!



టాలీవుడ్ లు ప్రస్తుతం చాలా సినిమాలు సెట్స్ పైన ఉన్నాయి. అలాగే కొన్ని మూవీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఈ సినిమాలన్నీ వేటికవే ప్రత్యేకం అని చెప్పాలి. ఆడియన్స్ కూడా ఈ సినిమాల అప్డేట్స్ గురించి క్యూరియాసిటీగా ఎదురుచూస్తున్నారు. టైర్ 1, టైర్ 2 హీరోల నుంచి రాబోతున్న సినిమాలే వీటిలో మెజారిటీగా ఉన్నాయి. కచ్చితంగా 2024 ద్వితీయార్థం, 2025 ప్రథమార్థం టాలీవుడ్ నుంచి ఇంటరెస్టింగ్ మూవీస్ థియేటర్స్ లో సందడి చేయబోతున్నాయని అప్ కమింగ్ ప్రాజెక్ట్స్ చూస్తుంటే అర్థమవుతోంది. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర మూవీ టీజర్ ఆగష్టు 22న ఆయన పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉందంట. నెక్స్ట్ నందమూరి బాలయ్య, బాబీ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న %చీదీఖ%109 మూవీ టైటిల్ రివీల్ ఎనౌన్స్ మెంట్ రావాల్సి ఉంది. కింగ్ నాగార్జున సంక్రాంతికి కొత్త సినిమాతో రావాలని అనుకుంటున్నారు. త్వరలో ఆ సినిమాకి సంబందించిన ఎనౌన్స్ మెంట్ ఉండొచ్చని సమాచారం. అలాగే వెంకీ, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో రాబోతున్న మూడో సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యింది. త్వరలో ఈ సినిమా ఫస్ట్ లుక్, వీలైతే టైటిల్ ని కూడా రిలీజ్ చేసే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. అలాగే ఆగష్టు 15న రిలీజ్ కాబోయే రవితేజ మిస్టర్ బచ్చన్ వరుస అప్డేట్స్ ట్రైలర్ లాంటివి త్వరలో ప్రేక్షకుల ముందుకి తీసుకురాబోతున్నాయి. మిక్కీ జి మియర్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజీ మూవీ నెక్స్ట్ రిలీజ్ డేట్ పై ఎనౌన్స్ మెంట్ వస్తుందనే ప్రచారం నడుస్తోంది. అలాగే సూపర్ స్టార్ మహేష్ బాబు, రాజమౌళి కలయికలో తెరకెక్కనున్న పాన్ ఇండియా మూవీ ˘˘29 ఎనౌన్స్ మెంట్ మరో రెండు నెలల్లో రావొచ్చంట. డార్లింగ్ ప్రభాస్ నెక్స్ట్ రిలీజ్ రాజాసాబ్ మూవీ గ్లింప్స్ ని ప్రేక్షకుల ముందుకి తీసుకురావానికి సన్నాహాలు చేస్తున్నారు. ఎన్టీఆర్ నుంచి రాబోయే మోస్ట్ అవైటెడ్ మూవీ దేవర సెకండ్ సింగిల్ ని ఆగష్టులో రిలీజ్ చేసే ఛాన్స్ ఉందంట. అలాగే అల్లు అర్జున్ పుష్ప ది రూల్ టీజర్ అప్డేట్ కూడా వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇవి కాకుండా రామ్ చరణ్ గేమ్ చేంజర్ సెకండ్ సాంగ్, విజయ్ దేవరకొండ %ఎణ%12 ఫస్ట్ లుక్ గ్లింప్స్, నాని సరిపోదా శనివారం థర్డ్ సింగిల్, రామ్ పోతినేని మల్టీస్టారర్ అప్డేట్, నాగ చైతన్య తండేల్ రిలీజ్ డేట్ ఎనౌన్స్ మెంట్, రాబిన్ హుడ్ ఫస్ట్ సింగిల్, అఖిల్ నెక్స్ట్ మూవీ అప్డేట్ కూడా రావాల్సి ఉంది.